76809 94755 | www.rajadhanivartalu.com | rajadhanivartalu | rajadhaniv | RNI No. APTEL 2015/ 66622 | స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ సంప్రదించండి
76809 94755, 88861 11881,
FB:amaravathiwelfarecouncil

# రాజధాని వార్తలు

Voice of Voiceless



ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో కనువిందు చేసిన బ్లడ్‌మూన్

అమరావతి సంపుటి : 3 సంచిక 45, పేజీలు 4 వెల: రూ. 2.00 | ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక | జూలై సోమవారం 30 - ఆదివారం 5 ఆగస్టు, 2018



మనం ఎక్కడ వున్నాం? లోపం ఎక్కడ వుంది?

వివరాలు 2లో...



మిస్ యూనివర్స్ పోటీల్లో హిజ్రా

వివరాలు 3లో...



వందకు వెయ్యి కష్టాలు

వివరాలు 3లో...



బిజినెస్ బాబాలు

వివరాలు 4లో...

## హోదా కోసం మరొకరు ప్రాణత్యాగం

**రాజధాని వార్తలు ప్రతినిధి, చిత్తూరు :** ప్రత్యేక హోదా కోసం మరొకరు ప్రాణత్యాగం చేశారు. 'ప్రత్యేక హోదా మన హక్కు' అని సూసైడ్ నోట్ రాసి సుధాకర్(26) అనే చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మదనపల్లె రామరావు కాలనీకి చెందిన పారిశుద్ధ్య కార్మికులు రామచంద్ర, సరోజమ్మల కుమారుడు సుధాకర్ శనివారం ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. హోదా కోసం బలిదానం చేసుకోవడం చిత్తూరు జిల్లాలో ఇది రెండో సంఘటన కాగా.. గతంలో మునుకోటి అనే వ్యక్తి తిరుపతిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇక సుధాకర్ ప్రత్యేక హోదా కోసం నిర్వహించిన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవాడని స్థానికులు తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో కూడా సుధాకర్ తన గళాన్ని వినిపించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సేవా గుణం కలిగిన సుధాకర్ అతను నివాసం ఉంటున్న కాలనీ సమీపంలోని ఓ అనాథశ్రమానికి ఇటీవలే రూ. 5 వేల రూపాయలు విరాళం ఇచ్చినట్లు తెలుస్తోంది. నిరుపేద అయినప్పటికీ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని స్థానికులు తెలిపారు. హోదా కోసం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.



**చిత్తూరు ప్రభుత్వాస్పత్రి వద్ద ఉద్రిక్తత..**

సుధాకర్ మృతి పట్ల ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి ఆందోళనకు దిగడంతో చిత్తూరు ప్రభుత్వాస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. సుధాకర్ మృతితోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున నాయకులు, విద్యార్థులు

- మిగతా 2 లో

## కాలమ్

### ఫ్రాన్స్ రాఫెల్ యుద్ధ విమానాల బేరం



**ప్రధాని మోడీ :** నేను కొన్ని రాఫెల్ యుద్ధ విమానాలను కొనాలనుకుంటున్నాను.. ఒక్కొక్కటి ఎంతకు అమ్ముతారు ?

ఫ్రాన్స్ అధ్యక్షుడు : ఖతార్‌కు ఒక్కొక్కటి రూ. 696 కోట్లకు ఇచ్చాం.. మీరు కూడా అదే రేటుకు తీసుకోవచ్చు..

**మోడీ :** రూ. 800 కోట్లు ఇవ్వమా ?

**అధ్యక్షుడు :** అది మేము కోట్ చేసిన దానికంటే ఎక్కువ.

**మోడీ :** అయితే రూ. 1000 కోట్లకు ఓకేనా ?

**అధ్యక్షుడు :** మీకు మతిపోయిందా ? మేము అంతకంటే తక్కువ ధరకు ఇవ్వగలం...

**మోడీ :** సరేలే కోపం తెచ్చుకోకండి రూ. 1,400 కోట్లు ఇస్తాం..

**అధ్యక్షుడు :** మీకేమయింది మోడీ ...మీరు చెప్పినదాంట్లో సగానికే మేము మీకు రాఫెల్‌ను అందిస్తాం..

**మోడీ :** నేను బేరాలాడటంలో మాస్టర్ని.. మరేం మాట్లాడకుండా రూ. 1500 కోట్లు తీసుకొండి .. ఇదే ఫైనల్

**అధ్యక్షుడు :** భారతీయులు బేరాలాడటంలో ముందుంటారు. మీరెందుకు నేను అడిగినదానికంటే రెట్టింపు ఇస్తానంటున్నారు ?

**మోడీ :** మీరేం మాట్లాడకండి .. ఒక్కో ఎయిర్ క్రాఫ్ట్‌కు రూ. 1,611 కోట్లు తీసుకొండి.. షేక్ హ్యాండ్ ఇవ్వండి...

**అధ్యక్షుడు :** నేనింకా దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేకపోతున్నా.. అవసరం అయిన దానికంటే ఎందుకు మీరంత ఎక్కువ రేటు పెట్టి కొంటున్నారు ? మీదేశ ప్రజలు మిమ్మల్ని నిలదీయరా ఈ విషయంలో ..

**మోడీ :** మాదేశ వాసులు బిగ్ బాస్ చూడటంలో బిజీగా ఉన్నారు.. వారంతా కలతపెట్టే ఉన్మాదులకే ఓటు వేస్తారు.. కాబట్టి మీరేమీ బాధపడనక్కర్లేదు.. నేను తప్పకుండా రాఫెల్ యుద్ధ విమానాలు మీదగ్గరే కొంటాను..

అరె నేను చూడనేలేదే.. ఈ సైకిల్ ఎంత ? దీన్ని ధర కాస్త చూసి చెప్పండి..

**అధ్యక్షుడు :** ఇది పాత సైకిల్ దీని ఖరీదు 200 యూరోలు

**మోడీ :** అవునా.. నేను రూ. 867 కోట్లకంటే ఒక్క పైసా కూడా ఎక్కువ పెట్టను..

## విదేశీ వర్సిటీలతో ఎస్ఆర్ఎం అవగాహనా ఒప్పందం

**రాజధాని వార్తలు, అమరావతి :** ఫిన్‌లాండ్‌కు చెందిన కజాన విశ్వవిద్యాలయంతో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే సమయంలో అమెరికాకు చెందిన ఓహియో స్టేట్ విశ్వవిద్యాలయం తో చర్చలు జరిపిందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన అవగాహనా ఒప్పందంపై కజాన వర్సిటీ ప్రతినిధి కిమ్మో నిక్కనెన్ ఎస్ఆర్ఎం ప్రతినిధులు సంతకాలు చేశారు. గేమింగ్‌లో స్కాలర్‌షిప్‌లపై విద్యార్థుల పరస్పర బదిలి కూడా ఈ ఒప్పందంలోని ప్రధాన అంశం. ఫిన్‌లాండ్ దేశానికి చెందిన వర్చువల్ ఫ్రాంటైర్స్ సంస్థ సిఇఓ జన్నె ముస్నోనెన్ కూడా ప్రొఫెసర్ నారాయణరావుతో సమావేశమై గేమింగ్‌లో ఎస్ఆర్ఎం లో శిక్షణ పొందిన విద్యార్థులకు తమ దేశంలో ఉద్యోగ అవకాశాలను కల్పించే అంశంపై చర్చించారు.ఇలా ఉండగా, అమెరికాకు చెందిన ఓహియో స్టేట్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ ప్రియ ఎస్ఆర్ఎం అధ్యాపకులకు తమ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. విదేశీ విద్యా సంస్థలతో విద్యార్థులు పరస్పర బదిలి, సంయుక్తంగా పరిశోధన కార్యక్రమాలు ప్రధానమైనవిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయం విద్యార్థులు స్కాలర్‌షిప్‌పై ఓహియో విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడానికి అవకాశం కల్పించాలని, సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించడంతోపాటు, విద్యార్థుల పిహెచ్‌డిలకు కూడా ఓహియో విశ్వవిద్యాలయం సహకరించాలని కోరారు. హైడ్రోజన్ రైలు, వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రాలు వంటి అంశాలపై ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పరిశోధనల్లో భాగస్వాములు కావాలని ఆటోమొబైల్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కూడా సహకరించాలని ప్రొఫెసర్ నారాయణరావు ఓహియో విశ్వవిద్యాలయం ప్రతినిధులను కోరారు.



అవగాహన ఒప్పందం పత్రాలను అందిపుచ్చుకుంటున్న ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నారాయణరావు, కజాన విశ్వవిద్యాలయం సిఇఓ కిమ్మో నిక్కనెన్

## ఏపీ భవన్‌లో వెబ్ సైట్ ప్రారంభం

**రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్**

**న్యూఢిల్లీ :** న్యూ ఢిల్లీ లోని ఆంధ్ర ప్రదేశ్ భవన్ కు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ "ఏపీభవన్.ఇన్" (apbhavan.in)ను శుక్రవారం ప్రారంభించినట్లు ఆంధ్ర ప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో వివిధ అవసరాలు, వివిధ మంత్రిత్వశాఖలు, కార్యాలయ పనుల నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ భవన్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చు అధికారులు, సిబ్బందికి ఆంధ్ర ప్రదేశ్ భవన్ అతిథి గృహంలో తాత్కాలిక వసతి కల్పిస్తున్నందున అతిథులకు అసౌకర్యం కలుగకుండా ముందస్తుగా వసతి సౌకర్యం ఏర్పాటు చేయ సంకల్పంతో ప్రత్యేక వెబ్ సైట్ apbhavan.in ను రూపొందించినట్లు ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. న్యూ ఢిల్లీకి వచ్చే అధికారులు, సిబ్బంది తమ ప్రయాణ తేదీ, వసతి అవసరాలను ముందస్తుగా వెబ్ సైట్ లో పొందుపరచినచొ, అట్టి వివరాల సమాచారాన్ని రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయ సాధారణ పరిపాలన విభాగానికి అనుసంధానించి వారి సమన్వయంతో వసతికల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ apbhavan.in ను శుక్రవారం ప్రారంభించినట్లు రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

## ఈవీఎంలకు వీవీ ప్యాట్స్ సౌకర్యం

- ఓటరు తాను వేసిన ఓటుని తెలుసుకొనే అవకాశం
- త్వరలో ఎన్నికల అధికారులకు శిక్షణ ఏర్పాటు


**రాజధాని వార్తలు, గుంటూరు:** 2004వ సంవత్సరం నుంచి బ్యాలెట్ పోలింగ్ విధానానికి స్వస్తి పలికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తీసు కొచ్చిన ఎన్నికల సంఘం రాబోయే 2019 ఎన్నికల నుంచి వీవీ ప్యాట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఓటర్ వెరిఫియబుల్ పేపర్ ఆడిట్(వీవీపీఏటీ) లేక వెరిఫియబుల్ పేపర్ (రికార్డు)గా వాడుకలో ఉన్న ఈ సౌకర్యం వలన ఓటరు తాను ఈవీఎంలో వేసిన ఓటు కచ్చితంగా పోలింగ్ అయిందా, లేదా అనేది తెలుసుకోవచ్చు. ఓటర్ ఈవీఎంపై మీట నొక్కిన కాసేపటికి వీవీ ప్యాట్‌లో ఒక కాగితం ముక్క ఉత్పత్తి అయి అభ్యర్థి పేరు, సీరియల్ నెంబర్, ఎన్నికలగుర్తు కనిపిస్తుంది. గరిష్టంగా ఏడు సెకన్లు ఈ పేపర్ వీవీప్యాట్‌లోని అద్దంలో కనిపించి ఆ తర్వాత బాక్సులో పడిపోతు ంది. ఈవీఎంలో ఏ మీట నొక్కినా ఒకే గుర్తుకు ఓట్లు పోలింగ్ అవుతున్నాయన్న అనుమానాలను పటాపంచలు చేసేందుకు ఈసీ సాంకేతికంగా విప్లవాత్మకమైన ఈ సౌకర్యాన్ని ఓటర్లకు అందు బాటులోకి తీసుకొస్తోంది.



వీవీ ప్యాట్‌తో ఉన్న ఈవీఎం

## సచివాలయంలో బయోమెట్రిక్‌తో పెరిగిన హాజరు

**ఉద్యోగుల హాజరు రోజుకు 75% పైగా నమోదు**




**రాజధాని వార్తలు, అమరావతి :** సచివాలయంలో గతేడాది ప్రవేశపెట్టిన బయోమెట్రిక్‌లతో అధికారులు ఫలితాలను రాబట్టారు. సెప్టెంబరులో సచివాలయంలో 30 బయోమెట్రిక్‌లను అమర్చారు. దీంతో 17 శాఖల్లో 75 శాతం పైగా హాజరు నయోదు అయ్యింది. ప్రస్తుతం 69.44 నుంచి 79.53% మంది ఉద్యోగులు విధులకు హాజరు అవుతున్నారు. బయోమెట్రిక్ లేని సమయంలో మూడవ వంతు మంది ఉద్యోగులు కార్యాలయాలకు డుమ్మాకొట్టేవారు. గతేడాది ఏప్రిల్ వరకు అన్ని శాఖల్లోనూ 36 శాతం మంది విధులకు హాజరు అయ్యేవారు కాదు. గతేడాది మే నెలలో విధుల హాజరీలో అలక్ష్యం చూపుతున్న ఉద్యోగుల సంఖ్య 43 పెరగడంతో అధికారులు నష్టనివారణ చర్యలు చేపట్టారు. ప్రభుత్వం బయోమెట్రిక్‌ను ప్రవేశపెట్టిందని సీనియర్ అధికారి ఈ ఏడాది తెలిపారు. ప్రస్తుతం 3.5 శాతం మందికి మాత్రమే సెలవలు మంజూరుకు అనుమతిస్తున్నారు. జనవరిలో 74.34%, మార్చిలో 79.53%, మే మొదటి వారంలో, 73.6% శాతం రెండోవారం నమోదైంది. గతేడాది ఇదే సమయానికి ఉద్యోగుల హాజరు 43% మాత్రమే హాజరు ఉన్నుట్లు రికార్డులు తెలుపుతున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ప్రధాన పరిపాలనా విభాగంలో (జీఏడి) వంటి 13 శాఖల్లో 75% కంటే తక్కువ హాజరు ఉండగా, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల శాఖలో గతేడాది అతి తక్కువ హాజరు నమోదు అయ్యింది. సచివాలయంలో దాదాపు 2 వేల మంది పనిచేస్తుండగా, వారిలో 1,865 మంది సచివాలయ ఉద్యోగులు, 120 మంది సీనియర్ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నారు. శనివారం సెలవు కావడంతో శుక్రవారం సాయంత్రం ఊరెళ్లి సోమవారం తిరిగి వస్తుంటారు.

## పాకిస్థాన్ పీఠంపై ఇమ్రాన్

పీటీఐ పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అవినీతి కేసులో జైలుకెళ్లడంతో క్రికెటర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన ఇమ్రాన్ ఈ ఎన్నికల్లో కీలకంగా మారారు. దేశ 70 ఏళ్ల చరిత్రలో ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న రెండో అధికార బదిలీ ప్రక్రియలో పీటీఐ వైపు ఎక్కువ మంది ఓటర్లు మొగ్గు చూపారు. పాకిస్తాన్‌లో ఏకైక అతిపెద్ద పార్టీగా స్వతంత్రులు లేదా ఇతర పార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశముంది.మేజిక్ ఫిగర్ 137 ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీసం 137 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు నేరుగా ఎన్నికై ఉండాలి. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం 342 మంది సభ్యులుంటారు. అందులో 272 మందిని నేరుగా ఎన్నికల ప్రక్రియ ద్వారా ఎన్నుకుంటారు. 60 స్థానాలు మహిళలకు, పది స్థానాలు మతపరంగా అల్పసంఖ్యాక వర్గాలకు కేటాయించారు.

పాకిస్తాన్ సాధారణ ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పీటీఐ గెలిచిన నేపథ్యంలో ఆయన మొదటిభార్య జమీమా స్పందించారు. 22 ఏళ్ల పాటు ఇమ్రాన్ ఖాన్ ఎన్నో కష్టాలు పడ్డారని నా పిల్లల తండ్రి పాకిస్తాన్ ప్రధాని అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇమ్రాన్ ఖాన్ పట్టుదల గల మనిషి అన్నారు. జెమీమా ఖాన్ బ్రిటన్‌కు చెందిన వ్యక్తి. 1997లో ఇమ్రాన్ ఖాన్ మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసిన రోజులు తనకు ఇంకా గుర్తుకు ఉన్నాయని, అప్పట్లో ఫలితాల కోసం తాను ఎంతో ఆతృతతో వేచి చూశానని, అప్పుడు వేచి చూస్తున్న ఫోన్ వచ్చిందని, మొత్తం ఊద్వేశాం... మరో రకంగా అని పగలబడి నవ్వారని గుర్తు చేసుకున్నారు.నా బిడ్డల తండ్రి ఈ రోజు పాకిస్తాన్ ప్రధాని కాబోతున్నారని తాను రాజకీయాల్లో ఎందుకు ప్రవేశించింది గుర్తుంచుకోవడమే ఇప్పుడొక సవాల్ అని, ఇమ్రాన్‌కు అభినందనలు అని ఆమె పేర్కొన్నారు. జెమీమాను 1995లో పెళ్లి చేసుకున్న ఇమ్రాన్.. 2005లో విడాకులిచ్చాడు. అప్పటి నుంచి ఆమె లాహోర్‌ను విడిచి లండన్‌లో ఉంటున్నారు.ఇమ్రాన్‌ఖాన్‌కు మాజీ భార్య రెహమ్ ఖాన్ నవాజ్ షరీఫ్‌కు పీఎంఎల్ఎన్‌కు ఓటు వేసింది. ఇమ్రాన్ గెలవడంపై ఆమె తీవ్ర వ్యాఖ్యలు కూడా చేసింది. బీబీసీ రిపోర్టర్‌గా పాకిస్తాన్‌లో పని చేసిన రెహమ్ ఖాన్ 2015లో ఇమ్రాన్‌ను పెళ్లి చేసుకుంది. అదే ఏడాది చివర్లో విడాకులు తీసుకున్నారు.



**బీబీసీ పొరపాటు**

పాకిస్థాన్ ఎన్నికల కవరేజిలో బీబీసీ ప్రసారం చేసిన ఓ కార్యక్రమంలో ఇమ్రాన్‌ఖాన్‌కు బదులు పాక్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ ఫుటేజీని చూపించారు. పొరపాటును గ్రహించిన తర్వాత క్షమాపణలు చెప్పారు.

**కాశ్మీర్‌పై కీలకవ్యాఖ్యలు**

కరాచీ: భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటున్నామని, జిన్నా ఆశయాలు నెరవేర్చేందుకు తాను రాజకీయాల్లో వచ్చానని పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ అన్నారు. 22 ఏళ్ల తర్వాత తనకు అవకాశం దక్కిందని చెప్పారు. తాను ఇరవై రెండేళ్ల పాటు రాజకీయాల్లో పోరాటం చేశానని చెప్పారు. తన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కిందని చెప్పారు. ఈ ఎన్నికల కోసం ప్రజలు త్యాగం చేశారన్నారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం బలపడుతోందన్నారు.

**ఏకమైన విపక్షాలు..**

కరాచి: మాజీ క్రికెటర్, పాకిస్తాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్ సరికొత్త చరిత్ర స ృష్టించారు. ఎన్నికల బరిలో తన పార్టీని ఆధిక్యంలో నిలబెట్టడమే కాకుండా తాను పోటీ చేసిన అయిదు స్థానాల్లో గెలిచి రికార్డులకు ఎక్కారు.

తొలిసారి ఐదు పార్టీల ఆరోపణ పాకిస్తాన్ చరిత్రలో తొలిసారి ఐదు పార్టీలు రిగ్గింగ్ ఆరోపణలు చేస్తున్నాయని పీఎంఎల్ఎన్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్, పోలింగ్ అధికారులపై పీఎంఎల్ఎన్ అనుమానాలు వ్యక్తం చేసింది. పాక్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ అతి ఎక్కువ సీట్లు దక్కించుకున్న

- మిగతా 2 లో

అష్రఫ్ మెటర్నిటీ, ఇ.ఎన్.టి. & మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మొహిద్దీన్ ఎస్టేట్, సెయింట్ జోన్స్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, అధికార్ హోటల్ దగ్గర, విజయవాడ - 520010
లాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును.
సంతానం లేనివారికి ఆధునిక పద్ధతులలో చికిత్స కలదు.
స్కానింగ్ సౌకర్యం కలదు.
చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేయబడును.
Ph: 0866 - 2475087

డా॥ ఎం.ఎ.రహమాన్
(M.S. ENT)
Regd. No. 15645
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిపుణుల
డా॥ అష్రఫిన్ సయ్యద్
M.D. (OB&GY)
Gynacologist & Obstetrecian
Infertilify Specialist, Regd. No. 15977
ప్రసూతి & సంతాన సాఫల్య వైద్య నిపుణులు

## రాజధాని వార్తలు కలం

### వ్యక్తిగతం కాదు..

ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత ఏ నాయకుడికి వ్యక్తిగత జీవితం వేరుగా ఉండదు. ప్రజల మధ్య వచ్చిన తర్వాత మీ వ్యక్తిగతాన్ని కూడా ప్రశ్నిస్తామని మహాకవి శ్రీశ్రీ యే చెప్పారు. లాటిన్ అమెరికా వీరుడు చేగోవేరా గురించి జనసేన అధినేత పవన్‌కు తెలుసుకాని, మన తెలుగు ప్రజాకవి నాయకుల గురించి చెప్పింది తెలియకపోవడం క్షమార్హంకాదు.. ఎవరికన్నా ఓటేసే ముందు వారి గుణగణాలు, వ్యక్తిత్యం అంచనావేసుకొనే ప్రజలు ఓటు వేస్తారు. ఏది చేసినా చెల్లుబాటవుతుందని,ఎవరికీ జవాబుదారీగా వ్యవహరించవలసిన అవసరం లేదనుకోవడం అహంభావానికి సూచన. చట్టం ముందు అందరూ సమానులే..అని గుర్తుంచుకోవాలి. జగన్ నోరు జారి అన్నా.. ఇది మీ స్థాయికి తగదు.. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అంటే పవన్‌కు ఎంతో హుందాగా ఉండేది. ఆయనపై ప్రజలకు గౌరవమర్యాదలు పెరిగి ఉండేవి. అలా కాకుండా తాట తీస్తా.. తోలు వలస్తా.. వంటి పదాలు అసహ్యం కలిగిస్తాయనడంలో సందేహం లేదు. అంతటితో ఆగకుండా ఇంటిలోని ఆడవారి ఫోటోలు మార్ఫింగ్ చేసి పోస్టులు చేసి హీనస్థాయికి చేరుకున్నారని చెప్పక తప్పడం లేదు.


మొదటి నుంచి పవన్‌ది అదో రకమైన వ్యక్తిత్వం . చంద్రబాబు, మోడీకి మద్దతిచ్చారు.. అనుభవశాలి..నీతి నిజాయితీ పరులన్నారు..వారికే ఓటు వేయండి అన్నారు. జనాలు ఓటు వేశారు.. అమరావతిని రాజధానిగా ప్రకటించి భూములు ఇవ్వని రైతుల పొలాల్లో మోటార్లు పీకించి, కరెంటు ఆపి, ఈ ప్రాంతం అంతా ఏడాదిపాటు 144 సెక్షన్ పెడితే ఎందుకు ఒక్కసారి కూడా ప్రభుత్వాన్ని నిలదీయలేదు.. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగినా ... ఎందుకు ప్రశ్నించలేదు.. మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వకపోయినా ఎందుకు మౌనం వహించారు. కేవలం సీబీఐ ఆయన వద్దనుంచి పెన్‌డ్రైవ్‌లు తీసుకెళ్లినతర్వాత నుంచి మాత్రమే సుతిమెత్తగా అధికారపార్టీని విమర్శిస్తున్నారు గాని ఇంతవరకు చేసిందేమీ లేదు.. ఉభయ సభల్లోనూ ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేదిలేదని ప్రకటించిన తర్వాత కూడా వారిని ఎందుకు నిలదీయడం లేదు..

ఆడవారిని గురించి అసభ్యంగా మాట్లాడే వాళ్ల గురించి ఒకసారి రచయిత, నటుడు పోసాని మురళీకృష్ణ మీడియాలో ఉతికేశారు కూడా... అయినా వ్యక్తిగతంగానే విలువలు లేనివారు ప్రజా జీవితంలో ఏం చేయగలరు అన్న ప్రశ్న ప్రతి ఒక్కరికీ ఉంటుంది.

నిజానికి సినిమాల్లోలా ఒక ఫైట్ చేయాలంటే అసిస్టెంట్లు వెళ్లి ఆయన కాలు తీసి విలన్ల మీదపెడితే ఆపై వాళ్లను తాళ్లతో లాగితే ఎక్కడికో పడతారు. రీల్‌లో చూపించిన విధానంతో తామేదో మహా బలసంపన్నులమనుకోవడం అవివేకం. అలిపిరి నుంచి శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమల కాలినడకన వెళ్లే సమయంలో అలసిసొలసి చెత్త కుప్పల మధ్య కూలబడినప్పుడే జనాలకి అర్ధమైపోయింది ఎంత శక్తివంతంగా పనిచేస్తారో.. బస్సు యాత్ర మొదలుపెట్టి నాలుగు రోజుల తిరిగి నెలరోజుల రెస్టు తీసుకుంటున్నప్పుడే తెలిసింది.. మీకున్న అంకితభావం ఎలాంటిదో.. ఇదివరలోలా మీ మాటలు నమ్మేందుకు ప్రజలు సుముఖంగా లేరు.ఎంతోమంది మీ పార్టీలో చేరి ఏదో ఉద్దరిస్తారనుకొని విసిగి, వేసారి, అవమానపడి మీకొక నమస్కారం పెట్టి వెళ్లిపోయారు. కేవలం డైలాగులతో పని అయిపోతుందనుకుంటానికి ఇది సినిమాకాదు (నచ్చకపోతే సినిమాను కూడా పట్టించుకోరు). నిజానికి ప్రజాక్షేత్రంలో ఉండాలనుకుంటే గెస్టుహౌస్‌ల్లో కాదు దిగాల్సింది.. పల్లెటూళ్లో.. మీరు చెప్పినట్లు ఓట్లు వేసినందుకు కేంద్రం అమలు చేసిన నోట్లరద్దు, జీఎస్టీతో ఎంతమంది ఎన్నికష్టాలు పడుతున్నారో తెలుసుకొండి.. పొలాలన్నీ ప్రభుత్వానికి ఇచ్చి పస్తులుంటున్న రైతులను కలవండి.. కూటికోసం వలసబాట పట్టిన కూలీలను వ్యధలు తెలుసుకొండి.. ఎంత చదివినా వెక్కిరిస్తున్న నిరుద్యోగాన్ని చూసి ఒత్తిడికి గురవుతున్న యువతను కలవండి. ఎప్పుడో వచ్చి మీకెందుకు నేనున్నా... అంటే కుదరదు.. ఇదిగో ఈ ప్రాంతంలో నా అనుచరుడు, నాపార్టీ నాయకుడు ఫలానా వ్యక్తి ఉన్నాడు.. అతన్ని కలవండి.. మీసమస్యలు పరిష్కరిస్తారు..లేదంటే నేనొస్తా.. అని చెప్పండి ఏదో గుర్తు వచ్చినప్పుడు ఇలా వచ్చి.. అలా డైలాగులు చెప్పడానికి ఇది సింగిల్ హీరో సినిమా కాదు.. ఈ నిజాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.

స్కూల్స్ అంటే ఒకప్పుడు
వెల కట్టలేని విజ్ఞానానికి
ఆలయాలు,ఇప్పుడు
కట్టలేని వేల ఫీజులకి నిలయాలు

## మనం ఎక్కడ వున్నాం?
# లోపం ఎక్కడ వుంది?



**(27-07-15) మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పురస్కరించుకుని ఒక సందర్భంలో ఆయన చేసిన ఆంగ్ల ప్రసంగానికి స్వేచ్చానువాదం)**

ఈ ప్రశ్న వేసింది ఆషామాషీ వ్యక్తి కాదు. భారత రాష్ట్రపతిగా పనిచేసి యావత్ భారత ప్రజల అభిమాన నీరాజనాలు అందుకున్న డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం.

అందరం గుర్తు పెట్టుకుని ఆచరించాల్సిన అంశాలతో ఆయన చేసిన 'అనుగ్రహ భాషణం' ఇది. తెలుగుదనం కోసం, అనువాద సౌలభ్యం కోసం చేసుకున్న చిన్న చిన్న మార్పులు మినహా ఇది పూర్తిగా ఆయన అంతరంగ ఆవిష్కరణం.

చిత్తగించండి.– భండారు శ్రీనివాసరావు)

"మనం ఎందులో తక్కువ. ఎవరితో తక్కువ. మన బలాలు, మన విజయాలు మనమే గుర్తించ లేకపోతున్నాం.

"పాల దిగుబడిలో మనమే ముందున్నాం. గోధుమ ఉత్పత్తిలో రెండో స్తానం. అలాగే వరి ధాన్యం విషయంలో కూడా మనదే ద్వితీయ స్తానం. రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల విషయం తీసుకుంటే మనదేశమే మొదటి వరసలో వుంది.

> "మరో విషయం. మనందరికీ ఒక అలవాటుంది. మన ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం అంటాము. మన చట్టాలు బూజుపట్టిన చట్టాలని గేలి చేస్తాము. మన మునిసిపాలిటీ వాళ్లు నిద్ర పోతున్నారు, వీధుల్లో పోగుపడుతున్న చెత్త గురించి ఏమాత్రం పట్టించుకోరని విమర్శిస్తాము. ఫోన్లు పనిచేయవంటాము. రైల్వే వాళ్ళు మొద్దు నిద్దర పోతున్నారని హేళన చేస్తాము. ఇక మన విమాన సంస్తలంత దరిద్రంగా పనిచేసేవి మొత్తం ప్రపంచంలో ఎక్కడా లేవంటాము. ఉత్తరాల బట్వాడాను తాబేలు నడకతో పోలుస్తాము.

"ఇలా చెప్పుకోదగ్గ విజయాలు మన దేశం ఎన్నో సాధించింది. కానీ ఏం లాభం? వీటి గురించి ఒక్క ముక్క కూడా మన మీడియాలో రాదు. పేపర్ తిరగేస్తే చాలు అన్నీ చెడ్డ వార్తలే. అపజయాలు. ఉత్పాతాలు, ఉగ్రవాద కార్యకలాపాలు. వీటికి సంబంధించిన సమాచారమే.

"ఆ మధ్య టెల్ అవీవ్ వెళ్లాను. అంతకుముందు రోజే అక్కడ బాంబు పేలుళ్లు జరిగాయి. కొంతమంది ఆ దాడిలో మరణించారు. మరునాడు ఉదయం ఒక ఇజ్రాయెలీ పత్రిక తిరగేశాను. మొదటి పేజీలో ఒక ప్రధాన వార్త కనబడింది. అది బాంబు పేలుడుకు సంబంధించింది కాదు. ఆ దేశానికి చెందిన ఒక వ్యక్తి అయిదేళ్ళు కష్టపడి పచ్చిక మొలవని ఎడారి భూమిని సస్యశ్యామలం చేసిన వైనం గురించి రాసిన కధనం అది. అలాటి ఉత్తేజకరమైన సమాచారంతో అక్కడివాళ్లు తమ దినచర్య ప్రారంభిస్తారు.

"బాంబు పేలుడు సంఘటన గురించిన వార్త లోపలి పేజీలో వేసారు. చావులు, చంపడాలు, బాంబు దాడులు, పేలుళ్లు, ఇలాటి వార్తలన్నీ అంత ప్రముఖంగా అక్కడి పత్రికలు ప్రచురించవన్న సంగతి అప్పుడే అర్ధం అయింది.

"మరి మన దగ్గరో. ఇందుకు పూర్తిగా భిన్నం. చావులు, జబ్బులు, నేరాలు, ఘోరాలు వీటితోనే మీడియా మనకి సుప్రభాతం పలుకుతుంది.

"ఎందుకిలా జరుగుతోంది? జవాబులేని ప్రశ్న. సమాధానం వెతుక్కోవాల్సిన ప్రశ్న.

"సరే. ఇదొక కోణం. మన దేశాన్ని గురించి నేను అన్నీ ప్రతికూల అంశాలే మాట్లాడుతున్నానని అనిపించినా అలాటిదే మరో విషయాన్ని ప్రస్తావించక తప్పడం లేదు.

"అదేమిటంటే. విదేశీ వస్తువుల మీద మనకున్న మోజు. మనకు విదేశీ టీవీలు కావాలి. విదేశీ దుస్తులు కావాలి. ప్రతిదీ విదేశాల్లో తయారయిందే కావాలి. ఎందుకిలా ఆలోచిస్తున్నాము. ఎందుకిలా విదేశీ వస్తువులపై వ్యామోహం పెంచుకుంటున్నాము. స్వావలంబన ద్వారా ఆత్మ గౌరవం పెరుగుతుందన్న వాస్తవాన్ని యెందుకు అర్ధం చేసుకోలేకపోతున్నాము.

"ఆ మధ్య హైదరాబాదులో ఒక సదస్సులో మాట్లాడుతున్నాను. ఓ పద్నాలుగేళ్ళ బాలిక నా వద్దకు వచ్చి ఆటోగ్రాఫ్ అడిగింది. ఇస్తూ ఆ అమ్మాయిని అడిగాను 'జీవితంలో నీ లక్ష్యం ఏమిట'ని. ఆ అమ్మాయి బదులిచ్చింది. 'అంకుల్. అన్నింటా మెరుగ్గా తయారయిన భారత దేశంలో జీవించాలని వుంది' అని.

"ఇప్పుడు చెప్పండి. ఆ అమ్మాయి కోరిక తీర్చే బాధ్యత మనందరిమీదా లేదంటారా. ఆ కర్తవ్యం మనది కాదంటారా. అలాటి అమ్మాయిల కోసం అయినా మనందరం కలసి ఈ మన దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి.

"ఇలా అంటూనే వుంటుంటాము. అలా అంటూ వుండడం మన జన్మ హక్కు అనుకుంటాము.

"వాక్స్వాతంత్ర్యం రాజ్యాంగం ఇచ్చిన హక్కు సరే. కానీ మనమేం చేస్తున్నాము? ఈ ప్రశ్న ఎప్పుడయినా వేసుకున్నామా?

"మన దేశం నుంచి సింగపూరు వెళ్ళే వాళ్ళను గమనించండి. పోనీ మనమే అక్కడికి వెళ్ళామనుకోండి. ఆహా యెంత గొప్ప ఎయిర్ పోర్ట్! యెంత అద్భుతంగా వుందని మెచ్చుకుంటాము. అక్కడి రోడ్లని చూసి మురిసి ముక్కచెక్కలవుతాము. పొరబాటున కూడా సిగరెట్ పీకను నిర్లక్ష్యంగా బయటకు విసిరేయలేము. అలా చేస్తే జరిమానా కట్టాలని తెలుసు కనుక. సాయంత్రం అయిదు గంటలనుంచి రాత్రి ఎనిమిది నడుమ అక్కడి ఆర్చర్డ్ రోడ్డు మీద కారులో వెళ్ళడానికి అయిదు డాలర్లు చెల్లించాల్సివస్తే కిక్కురుమనకుండా కడతాము. ఏ షాపింగ్ మాలుకో, రెస్టారెంటుకో వెళ్లి అక్కడ కారు పార్కు చేసినప్పుడు కిమ్మనకుండా పార్కింగ్ ఫీజు చెల్లిస్తాము. ఆ సమయంలో మన హోదా, స్తాయి గురించి అక్కడివారితో వాదన పెట్టుకోము. మన దేశంలో సాధారణంగా చేసే పనులు అక్కడ చేయం. రంజాన్ సమయంలో కూడా అక్కడ ఎవ్వరూ బహిరంగ ప్రదేశాల్లో తినడానికి సాహసించరు.

> "వీధుల్లో చెత్త పోగుపడితే దాన్ని తొలగించాల్సిన బాధ్యత మునిసిపాలిటీదే అని తీర్మానిస్తాము. పైపెచ్చు చెత్తను ఎక్కడబడితే అక్కడ వెదజల్లడం మన హక్కుగా భావిస్తాం. రైళ్లల్లో టాయిలెట్లు శుభ్రంగా వుంచాల్సిన బాధ్యత రైల్వే అధికారులదే అన్నది మన సిద్దాంతం. అవి శుభ్రంగా వుంచడంలో మన పాత్ర కూడా వుందన్న సంగతి మరచిపోతాం. ఈ విషయంలో రైల్వే సిబ్బందికి కూడా మినహాయింపు ఇవాల్సిన అవసరం లేదు. ప్రయాణీకులకు సరయిన సేవలు అందడం లేదంటే అందులో వారి పాత్ర కూడా వుంటుంది.

"లండన్ లో టెలిఫోన్ ఉద్యోగి వద్దకు వెళ్లి, నేను మా వాళ్ళతో ఎస్టీడీ మాట్లాడుతాను. ఈ పది పౌండ్లు వుంచుకుని నాకు బిల్లు పడకుండా చూడండి' అని అడిగే ధైర్యం చేయం.

"వాషింగ్టన్ వెళ్ళినప్పుడు గంటకు యాభయ్ అయిదు మైళ్లకు మించి కారు డ్రైవ్ చేయం. అధవా చేసి, ట్రాఫిక్ పోలీసు పట్టుకుంటే, 'నేనెవరో తెలిసే నా కారు ఆపుతున్నావా!' అంటూ హుంకరించం. లేదా 'నేను పలానావారి తాలూకు. ఇదిగో ఈ డబ్బు తీసుకుని వెళ్ళిపో' అని ఆమ్యామ్యా పైసలు చేతిలో పెట్టే తెగింపు చేయం.

"అలాగే, ఆస్ట్రేలియాలోనో, న్యూ జిలాండ్ లోనో సముద్రపు వొడ్డున తిరుగాడుతూ, తాగేసిన కొబ్బరి బొండాను అక్కడే పారేసే తెగువ చేయలేం. వెతుక్కుంటూ వెళ్లి గార్బేజి బిన్ లో వేసికాని రాము.

"టోకియోలో పాన్ నములుతూ అక్కడే వీధిలో ఉమ్మేయగలమా ? బోస్టన్ కు వెళ్ళినప్పుడు దొంగ సర్టిఫికేట్లు ఎక్కడ దొరుకుతాయో ఎంక్వయిరీ చేయగలమా? విదేశాలకు వెళ్ళినప్పుడు అక్కడి నియమాలను తుచ తప్పకుండా పాటించ గలిగిన మనం అవే ఇక్కడ యెందుకు చేయలేకపోతున్నాం. ముక్కు మొహం తెలియని పరాయి దేశానికి వెళ్ళినప్పుడు అక్కడి పద్దతులను అంత చక్కగా పాటించే మనం అదే మన దేశంలో యెందుకు చేయలేకపోతున్నాం. అమెరికా వెళ్లి వచ్చిన వాళ్ళను అడగండి. అక్కడ కుక్కల్ని పెంచుకునే ప్రతి ఒక్కరు బహిరంగ ప్రదేశాల్లో అది కాలకృత్యాలను తీర్చుకున్నప్పుడు వారే స్వయంగా ఆ మలినాన్ని శుభ్రం చేస్తారు. జపాన్ లో కూడా అంతే! కానీ మన దగ్గర అలాటి సన్నివేశం ఎప్పుడయినా చూశారా?

"ఎందుకంటే, మనం వోటు వేసి ఏదో ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకుంటాం. ఆ తరువాత అన్నీ దానికే వొదిలేసి మన బాధ్యతలనుంచి తప్పుకుంటాం. అన్నీ ప్రభుత్వమే చూసుకోవాలని అనుకుంటాం. అందరి కష్టసుఖాలను అదే కనిపెట్టి చూడాలని కోరుకుంటాం.

"మరెలా ఈ వ్యవస్థకు పట్టిన అవస్థలను తొలగించడం? దానికీ మన దగ్గర సమాధానం వుంది. మొత్తం వ్యవస్థను, సమాజాన్ని క్షాలనం చేసేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. బాగు బాగు. చక్కటి సాకు దొరికింది. వ్యవస్థ అంటే ఏమిటి? సమాజం అంటే ఎవరు? పక్కింటివాళ్ళు, ఎదురింటివాళ్ళు, మన కాలనీవాళ్లు, వూళ్ళో వున్న పౌరులు, లేదా మునిసిపాలిటీ, ప్రభుత్వం, ప్రభుత్వ అధికార్లు. అంతే. మనం కాదు. ఈ వ్యవస్తలో మనం మాత్రం వుండం. అది ఖచ్చితంగా చెప్పొచ్చు. పోనీ ఎప్పుడో వీలు చిక్కి అవకాశం వచ్చినా, కన్నంలో దూరిన ఎలుకలా ఏమి పట్టనట్టు వుండిపోతాం. 'ఎవరో రాకపోతారా ఈ వ్యవస్థను బాగుచేయక పోతారా' అని ఎదురు చూపులు చూస్తుంటాం. లేదా ఏ అమెరికాకో వెళ్ళిపోయి వాళ్ల వ్యవస్థ యెంత గొప్పగా పనిచేస్తోందో చెప్పుకుంటూ అందులోనే ఆనందాన్ని అనుభవిస్తూ వుంటాం. ఒకవేళ న్యూ యార్క్ లో పరిస్థితులు బాగాలేకపోతే, విమానం ఎక్కి ఇంగ్లాండ్ వెళ్ళిపోతాం. అక్కడా అదే పరిస్తితి ఎదురవుతే గల్ఫ్ వెళ్ళే ఫ్లయిట్ పట్టుకుంటాం. అక్కడ ఖర్మకాలి యుద్ధం వస్తే భారత ప్రభుత్వం కలగచేసుకుని క్షేమంగా స్వదేశానికి చేర్చాలని డిమాండ్ చేస్తాం. అదీ మన పరిస్తితి. అదీ మన మనస్తత్వం. అంతే కాని, వ్యవస్థను బాగుచేయడంలో మన వంతు పాత్ర ఏమిటని ఎవరం, ఎప్పుడూ ఆలోచించం. బాధ్యతలకు భయపడితే, అంతరాత్మలను డబ్బుకు తాకట్టు పెడితే ఇదే పరిస్తితి.

> "ఇక వరకట్నాలు,ఆడపిల్లలు వీటికి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వస్తే మనం చేసే వాదనలని ఆపగలవారు, అడ్డగలవారు వుండరు. ఇలాటి సాంఘిక సమస్యలపై గొంతుచించుకు వాదించడం వెన్నతోబెట్టిన విద్య. 'పక్కవారికి చెప్పేటందుకే నీతులు వున్నాయి' అన్న సూత్రం ఇక్కడ బాగా వర్తిస్తుంది. 'దేశం మొత్తమే అలా తగలడుతున్నప్పుడు ఒక్కడ్ని ఒంటరిగా ఏం చేయగలను చెప్పండి. మా అబ్బాయికి కట్నం తీసుకోకుండా వున్నంత మాత్రాన సమాజాన్ని పీడిస్తున్న ఈ జాడ్యం విరుగుడు అవుతుందన్న ఆశ నాకు లేదు మాస్టారూ' అంటూ అని ధర్మపన్నాలు వల్లిస్తాం.

"ఒకనాటి అమెరికా అధ్యక్షుడు జాన్. ఎఫ్. కెనడీ తన దేశస్తులకు ఇచ్చిన సందేశాన్నే మనకు వర్తించేలా మరోరకంగా చెప్పుకుందాం.

"భారత దేశం మనకు ఏమిచ్చిందని అడగొద్దు. దేశానికి మనం ఏం చేయగలమో చెబుదాం. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు ఈనాడు యెలా వున్నాయో అలా భారత దేశాన్ని తయారుచేయడానికి మనం ఏం చేయగలమో దాన్నిచేద్దాం." (14-08-2012)

# పాకిస్థాన్ పీఠంపై ఇమ్రాన్

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. బహిరంగ లెక్కింపుకు ఇమ్రాన్ పార్టీ సిద్ధమని ప్రకటించింది.

**భారత్‌తో సత్‌సంబంధాలు కోరుతున్నా..**

క్రికెట్‌కు థ్యాంక్స్ భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటున్నామని ఇమ్రాన్ చెప్పారు. తనను ఇండియన్ మీడియా బాలీవుడ్ విలన్‌లా చిత్రీకరిస్తోందని ఆరోపించారు. నాతో నష్టం జరుగుతుందని వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ భారత్‌తో ఎక్కువగా సంబంధాలు ఉన్న వ్యక్తిని తానేనని, అందుకు క్రికెట్‌కు థ్యాంక్స్ అన్నారు. వ్యాపారపరంగా కూడా భారత్ – పాకిస్తాన్ పరస్పరం సహకరించుకోవాలన్నారు. ప్రపంచంలో ఏం జరిగినా జరిగినా వేళ్లు పాకిస్తాన్ వైపే చూపిస్తున్నారన్నారు. ఉప ఖండంలో మన స్నేహం అత్యవసరమని చెప్పారు. శాంతి స్థాపనకు ఇండియా ఒక స్టెప్ తీసుకుంటే పాకిస్తాన్ రెండు అడుగులు ముందుకేస్తుందన్నారు.

చైనా, ఆఫ్గనిస్తాన్‌లపై ఇమ్రాన్ ఖాన్ భారత్ సహా అన్ని దేశాలతో మంచి సంబంధాలు కోరుకుంటున్నట్లు ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. అదే సమయంలో కాశ్మీర్‌లో హక్కుల ఉల్లంఘన ఉందని వ్యాఖ్యానించారు. చైనాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. పేదరికం, ఆకలిపై చైనా ఎలా యుద్ధం చేసిందో అలా చేస్తామని, ఆ దేశాన్ని స్ఫూర్తిగా తీసుకుంటామన్నారు. పాక్‌లోకి పెట్టుబడులకు సీపీఈసీ మంచి అవకాశమని చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్ టెర్రరిజం బారిన పడిందని ఇమ్రాన్ ఖాన్ అన్నారు. అక్కడ (ఆఫ్ఘనిస్తాన్) శాంతి ఉంటే పాకిస్తాన్‌లోను శాంతి ఉంటుందని చెప్పారు.





బిలావల్ భుట్టో జర్దారీ, షాబాట్ షరీఫ్, యూసఫ్ గిలానీ

**ప్రధాని పీఠానికి చేరువలో ఇమ్రాన్**

ఇమ్రాన్ ఇలా ప్రధాని పీఠం ఎక్కనున్నారు పాకిస్తాన్‌లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంది. స్వతంత్రులు లేదా చిన్న చిన్న పార్టీలతో కలిసి ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇమ్రాన్ ఇక పాకిస్తాన్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశముంది. పీటీఐకి 120 స్థానాల వరకు వచ్చాయి. మరో పదిహేడు నుంచి ఇరవై స్థానాలు తక్కువపడితే ఇతరుల మద్దతుతో ఇమ్రాన్ ప్రధాని పీఠం ఎక్కనున్నారు.

**బిలావల్ ఓటమి**



మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో కుమారుడు, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ కరాచీ సౌత్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో పీపీపీ పార్టీ తరఫున బిలావల్ ప్రధాని అభ్యర్థిగా బరిలోకి దిగగా తాజా ఎన్నికల్లో ఆయన ఓటమి చవిచూశారు.

**బిలావల్ బాటలో షాబాట్ షరీఫ్, యూసఫ్ గిలానీ**

షాబాజ్ షరీఫ్ ఓటమి పీటీఐకి పోటీగా ఉన్న పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ (పీఎంఎల్ఎన్) పార్టీ నుంచి ప్రధాని అభ్యర్థిగా బరిలోకి దిగిన షాబాజ్ షరీఫ్ కూడా ఓడిపోయారు. కరాచీ వెస్ట్ నుంచి పోటీ చేశారు. పీఎంఎల్ఎన్ పార్టీకి మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే పనామా పత్రాలు వెల్లడించిన అక్రమాస్తుల వ్యవహారంలో ఆయన జైలుకు వెళ్లడంతో పార్టీ బాధ్యతలు నవాజ్ సోదరుడైన షాబాజ్ షరీఫ్ చేపట్టారు.పాక్ మాజీ ప్రధాని యూసఫ్ రజా గిలానీ ఓడిపోయారు. ముల్తాన్‌లోని షుజాబాద్ నియోజకవర్గంలో ఇమ్రాన్ పార్టీ పీటీఐ అభ్యర్థి మహమ్మద్ ఇబ్రహీంపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరఫున పోటీ చేసిన గిలానీ ఓటమి పాలయ్యారు. గిలానీ 2008 నుంచి 2012 వరకు పాకిస్థాన్ ప్రధానిగా ఉన్నారు. నవాజ్ షరీఫ్‌పై అనర్హత వేటు పడటంతో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన షాహిద్ ఖఖాన్ అబ్బాసీ కూడా పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో అబ్బాసీ రావల్పిండి నుంచి పోటీ చేశారు. అబ్బాసీ 2017 ఆగస్టులో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది మే నెలలో అబ్బాసీ ప్రధాని పదవి నుంచి వైదొలగడంతో ఆపద్ధర్మ ప్రధానిగా నస్రుల్ ముల్క్ బాధ్యతలు చేపట్టారు.

## ఇద్దరు భారతీయులకు
# మెగసెసె పురస్కారం

- భరత్ పట్వాని, సోనమ్ వాంగ్‌చుక్‌లకు దక్కిన గౌరవం
- మానసిక రోగులకు పట్వాని సాంత్వన
- జీవిత పాఠాల బోధనలో సోనమ్ వాంగ్‌చుక్ కృషి నిరుపమానం


**మనీల :** ప్రతిష్ఠాత్మక రామన్ మెగసెసె పురస్కారం ఈ ఏడాది ఇద్దరు భారతీయులను వరించింది. వీధులే ఆవాసాలుగా తిరిగే మానసిక రోగులకు సాంత్వన చేకూర్చడంలో విశేష కృషి చేస్తున్న మానసిక వైద్య నిపుణుడు భరత్ పట్వాని, సృజనాత్మక అభ్యసన పద్ధతులతో లదాఖ్ యువతలో విద్యా, జీవన నైపుణ్యాలు మెరుగుపర్చడానికి కృషి చేసిన సోనమ్ వాంగ్‌చుక్‌కు ఈ గౌరవం దక్కింది. ముంబయికి చెందిన పట్వాని దంపతులు తొలినాళ్లలో వీధుల్లో కనిపించే మానసిక రోగులను తమ ప్రైవేటు క్లినిక్‌కు తీసుకొచ్చి సేవలు అందించేవారు. అటువంటి రోగులకు ఆశ్రయం కల్పించి, ఆహారం సమకూర్చడంతో పాటు మానసిక వైద్యం అందించడానికి, వారి కుటుంబాల వద్దకు చేర్చడానికి ఒక సంస్థ అవసరం ఉందని భావించి 1988 లో శ్రద్ధ రీహాబిలిటేషన్ ఫౌండేషన్‌ను స్థాపించారు.

**సృజనశీల వాంగ్‌చుక్**

జమ్ము కశ్మీర్‌లోని లద్దాఖ్ ప్రాంతానికి చెందిన వాంగ్‌చుక్ (51) పాఠశాల విద్యారంగంలో చేసిన కృషి ఆ ప్రాంతానికే కాక యావద్దేశానికి స్ఫూర్తిదాయకం. అమీర్ ఖాన్ నటించిన హిట్ చిత్రం 'త్రీ ఇండియట్స్'లో వాంగ్డు పాత్రకు వాంగ్‌చుక్ కృషే స్ఫూర్తి, లేహ్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఐదు కుటుంబాలు మాత్రమే ఉండే ఒక కుగ్రామంలో ఆయన పుట్టి పెరిగారు. తొమ్మిదేళ్ల వయస్సు వచ్చే వరకు ఆయన పాఠశాల మొహం ఎరగరు. ఊర్లో బడి లేకపోవడంతో తల్లి యూక్ చాంగ్ (కంబోడియా), మారియా డె లార్డెస్ మార్టిన్స్ క్రుజ్ (తూర్పు తైమూర్), హొవార్డ్ డీ (ఫిలిప్పీన్స్) వో థి హువాంగ్ యెన్ రామ్ (వియత్నాం)లకు కూడా రామన్ మెగసెసె పురస్కారం లభించింది. విజేతలకు ప్రశంసపత్ర, నగదు బహుమానం అందజేస్తారు. పురస్కార ప్రధాన వేడుక ఆగస్టు 31న ఫిలిప్పీన్స్‌లో జరుగుతుంది.

**మీరూ స్పందించండి**

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు **రాజధాని వార్తలు** వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.

**94406 62699**

## మరొకరు ప్రాణత్యాగం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొనడంతో రవాణ స్థంభించింది.

**ఎవరూ ప్రాణాలు తీసుకోవద్దు: వైఎస్ జగన్**



ప్రత్యేక హోదా కోసం తొందరపడి ఎవరూ ప్రాణాలు తీసుకోవద్దని, అందరం కలిసి పోరాడి సాధించుకుందామని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చిత్తురు జిల్లా మదనపల్లి సుధాకర్ ఆత్మహత్యపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలా తొందరపడి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని, తల్లి తండ్రులకు శోకాన్ని మిగల్చవద్దని విజ్ఞప్తి చేశారు. బతికుండి పోరాడి సాధించుకుందామని పిలుపునిచ్చారు. సధాకర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా జననేత తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే.

**విచారం వ్యక్తం చేసిన చలసాని శ్రీనివాస్**



ప్రత్యేక హోదా కోసం సుధాకర్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని చెప్పారు. మోసం, నయవంచన చేసినవారికి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా చలసాని పిలుపునిచ్చారు.

# మిస్ యూనివర్స్ పోటీల్లో హిజ్రా

**శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందింది ప్రకృతి అవకతవకలను సరిదిద్దడానికే.. ట్రాన్స్ జెండర్ కూడా అలాంటిదే.. అలాంటి వ్యక్తులను సహృదయంతో అర్థం చేసుకోవడం సాటి మనుష్యులుగా మన కర్తవ్యం.. వాళ్లను వేధించడం, అవహేళన చేయడం అమానవీయం..**





ఆమె

గతనెల్లో జరిగిన మిస్ స్పెయిన్ పోటీల్లో మిస్. ఏంజిలా పోన్స్ (27) అనే హిజ్రా పోటీ చేసింది. కేవలం ఆడవాళ్ల శరీరాకృతి ఉన్నంతమాత్రాన యువతి అంటే చాలదని, నేను కూడా ఆ బృందంలోని వ్యక్తినేనని ఆపోటీలో అడిగిన ఒక ప్రశ్నకు ఆమె సమాధానంగా చెప్పారు. సంప్రదాయక రీతిలో నిర్వహించే ఈ పోటీలను సవాలు చేస్తూ ఆమె పాల్గొని విజేత అయ్యారు. దక్షిణ స్పెయిన్‌లోని పిలాస్ అనే నగరంలో ఆమె తండ్రికి ఒక బార్ ఉండేది. దాన్ని పోన్స్ పెద్దన్న నడుపుతున్నాడు. అక్కడ నాలాంటి వారు ఎవరూ లేరని, స్కూల్లో కూడా ఒక్కతే కూర్చోవాల్సి వచ్చేదని, లేదంటే కుటుంబ అనుబంధాలు చెడిపోయిన పిల్లలు, ఆదేశ మైనార్టీలైన రోమా జాతివారితోపాటు కూర్చోవలసి వచ్చేదని, టీచర్లు వారిపట్ల మరింత శ్రద్ధ వహిస్తారన్నారు. ఆమె తల్లిదండ్రులు ఒక్కదానే పంపడానికి చాలా భయపడుతుండేవారని, ఎందుకంటే ఆమెకు ప్రతిచోటా అవమానాలే మిగిలేవని ఆవేదన వ్యక్తం చేశారు. నా తల్లిదండ్రులు నాకు ఎల్లవేళలా మద్దతు అందించేవారు. నేను పుట్టిన దగ్గర నుంచి నాపై అనేక విధాలుగా కామెంట్లు చేయడానికి హక్కు ఉందనే విధంగా ప్రజలు ప్రవర్తించేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. మూడేళ్ల క్రితం ప్రాంతీయ అందాల పోటీల్లో విజేతగా నిలిచిన తర్వాత కేరీర్‌లో మోడల్‌గా ఎదగడం కోసం మాడ్రిడ్ వెళ్లింది. అదే సమయంలో డేనియేలా ఫౌండేషన్‌తో కలసి పనిచేసింది. అది ఒక స్పానిష్ మహిళ తన కూతురును ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించాలని స్కూల్ యాజమాన్యంతో పోరాడుతూ నెలకొల్పిన సంస్థ. హిజ్రాలుగా బాధలు అనుభవిస్తున్న వారికోసం మాట్లాడాల్సిందిగా స్కూళ్లు , ఇతర ప్రాంతాలకు ఆమెను పంపేవారు. 16 ఏళ్ల సమయం రాగానే పోన్స్ హార్మోన్ల చికిత్సతోపాటు ఇతర ప్లాస్టిక్ సర్జరీలు కూడా చేయించుకున్నారు. అయితే ఇవన్నీ వ్యక్తిగత అభిరుచుల మేరకే అని ఆమె వివరించారు. పూర్తిగా మహిళగా మారిపోవాల్సిన అవసరం లేదని అది వ్యక్తిగతమేనని ఆమె చెబుతున్నారు. జీవితంలో అందాల రాణిగా ఎప్పుడైతే గుర్తింపుకు నోచుకుందో అప్పుడే బోలెడన్ని ప్రశంసలు వచ్చాయని,అదే సమయంలో సాటి మహిళలనుంచి అనేక దాడులు కూడా ఎదుర్కొన్నానని చెబుతున్నారు. ఇప్పటికీ చాలా మంది యువతులు నేను మిస్ యూనివర్స్ పోటీలకు వెళుతున్నానంటే సహించలేకపోతు న్నారంటున్నారు. మన జీవితంలో ముందడుగువేయాలంటే మన చుట్టుపక్కల వారు ఏంచేస్తున్నారో మనం పట్టించుకోకూడదని చెబుతారు. ప్రపంచ సుందరి ఎంపికలో పాల్గొంటానని చెప్పగానే సోషల్ మీడియాలో నాపై అనేక పోస్టులు పెట్టారని ఆమె వాపోయారు. ప్రపంచంలో ప్రతి వారూ ఒకే సామాజిక,ఆర్థిక పరిస్థితుల్లో పెరగరని, ఎవరి ముఖం వారిది, ఎవరి శరీరాకృతి వారిది, ఎవరి అందం వారిది అని చెబుతున్నారు.. పెద్ద పెద్ద బ్రాండింగ్ కంపెనీలన్నీ ఆమె హిజ్రా అని తెలియగానే మోడల్‌గా తిరస్కరించాయని, అయితే కాట్ వాక్ సమయంలో కొందరు మంచి మనస్సుతో మంచి దుస్తులు వేసుకునే అవకాశం ఇస్తారని, ప్రస్తుతం ట్రెండ్ అనుసరించడానికి కాకుండా ట్రెండ్ సృష్టిస్తానికే ప్రయత్నిస్తునానన్నారు. ఆల్‌ది బెస్ట్ పోన్స్

## కాలమ్

స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయినా 5 రూపాయలు అన్నం కోసం ప్రజలు ఎదురు చూసేలా పరిపాలించిన మన రాజకీయ నాయకులకు ధన్యవాదాలు ..

# గిరిజనుల ఉత్పత్తుల ప్రదర్శన

**రాజధాని వార్తలు, విజయవాడ :** గిరిజనులు తయారుచేసిన వస్తువులకు ప్రచారం కల్పించి, విస్తృత మార్కెట్ సదుపాయం కల్పించటమే ట్రైబ్స్ ఇండియా యొక్క ముఖ్య ఉద్దేశ్యమని రీజినల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.హెచ్.ప్రోవిర్ క్రిష్ణా ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలియజేశారు. గిరిజనలు ఉత్పత్తులను అన్ని రాష్ట్రాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి జిల్లాలో ఒక షోరూమ్ పెట్టాలనే ఉద్దేశ్యముతో మా సంస్థ భారతదేశంలో గిరిజన మారుమూల ప్రాంతాలన్నిటిని తిరిగి వారు తయారు చేసిన నేత వస్త్రములు, పెయింటింగ్ బంజారా ఐటమ్స్, డ్వాక్రా కాస్టింగ్, ఆభరణాలు, మసాల దినుసులు, గృహాలంకరణ వస్తువులకు సరైన ధరలను నిర్ణయించి అమ్ముతున్నామన్నారు. ఆయా వస్తువులను వారి వద్దనుంచి కొనుగోలు చేసి మా సొంత షోరూమ్‌లలో అమ్మి వాటి మీద వచ్చేలాభాలను తిరిగి వాళ్లకు ఇచ్చే విధంగా మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. భారతదేశంలో దాదాపుగా మాకు 36 షోరూమ్స్ స్థాపించబడినవి, ఇపుడు మన తెలుగు రాష్ట్రాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.హెచ్.ప్రోవిర్ క్రిష్ణా ఐఏఎస్, మరియు తెలుగు రాష్ట్రాల రీజినల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, ఓనరల్ మేనేజర్ లక్ష్మీనాథ్‌లు సంయుక్తంగా ఏర్పాటు చేయటం జరగుతుందని ఆ ప్రకటనలో తెలియజేశారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## ఇతరములు

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 951515393

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 98484424

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కినిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**

**- మేనేజర్**

ప్రకటనలకు సంప్రదించండి 9493170689


# 11 నుంచి 16వరకు మహాసంప్రోక్షణ

- రోజూ20 వేల మందికి దర్శనం
- ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు రద్దు
- టీటీడీ పాలకమండలి నిర్ణయం



**తిరుపతి :** తిరుమల శ్రీవారి ఆలయంలో అష్టబంధన బాలాలయ మహాసంప్రోక్షణ రోజుల్లో రోజుకు 20 వేల మందికి దర్శనం కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సమావేశం నిర్ణయించింది. ఆగస్టు 11 నుంచి 16 వరకు దర్శనం నిలిపివేయాలనే నిర్ణయాన్ని బోర్డు ఉపసంహరించుకుంది. రోజుకు 20 వేల మందికి దర్శనం కల్పించాలని నిర్ణయించారు. బోర్డు నిర్ణయాలను చైర్మన్ సుధాకర్ యాదవ్ మీడియాకు వివరించారు. మహాసంప్రోక్షణ సమయంలో వైకుంఠంక్యూ కాంప్లెక్స్‌ద్వారా భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు యాదవ్ చెప్పారు. ఆయారోజుల్లో శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, రూ.300 టిక్కెట్ దర్శనం, సమయ నిర్దేశిత సర్వదర్శనం, దివ్య దర్శనాలను రద్దు చేశామన్నారు. తిరుమలలో అతిథి గృహాలకయ్యే ఖర్చు మొత్తాన్ని భరిస్తే 20 ఏళ్ల వరకు, 50 శాతం భరిస్తే 10 ఏళ్ల వరకు దాతలుగా పరిగణించి పరిగణించి ప్రయోజనాలు కల్పిస్తామన్నారు. వరలక్ష్మీ వ్రతం, శ్రావణ పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగస్టు 23 నుంచి 26 వరకు ఏపీ, తెలంగాణలో మనగుడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుపతిలోని అవిలాల చెరువును రూ.11 కోట్లతో ఆధ్యాత్మిక కోట్లతో సూట్‌లుగా మార్చేందుకు టెండర్లు పిలవాలని, తిరుచానూరులోని వేదనారాయణస్వామి, కోదండరామస్వామి ఆలయంలో ఇద్దరేసి అర్చక ఉద్యోగాలను భర్తీ చేసేందుకు బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు.

**మిరాశీ అర్చకులకు భారీ నజరానా**

టీడీపీలో పదవీ విరమణ చేసినా పూర్వపు మిరాశీ ప్రధానార్చకులు, అర్చకులకు టీడీపీ భారీ నజరానా ప్రకటించింది. మిరాశీ ప్రధానార్చకులకు రూ.30 లక్షలు , అర్చకులకు రూ.20 లక్షలను ఒకేసారి చెల్లించేందుకు బోర్డు నిర్ణయం చేసినట్లు ఛైర్మన్ యాదవ్ తెలిపారు. తిరుచానూరులో భక్తులకు అసౌకర్యం కలుగకుండా ప్రొటోకాల్ వర్తించే ప్రముఖులకు దర్శనం అందించాలని, ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు , తిరిగి రాత్రి 7నుంచి 7.30 గంటల వరకు బ్రేక్ దర్శనం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు టిక్కెట్ ధరను రూ.250గా నిర్ణయించారు. పదవీ విరమణ పొందిన రెగ్యులర్ ఉద్యోగులను సత్కరించి బహుకరించే 8 గ్రాముల బంగారు డాలర్ స్థానంలో 10 గ్రాముల డాలర్‌ను ఇవ్వాలని కీలక నిర్ణయం చేసినట్లు తెలిపారు. సమావేశంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈఓలు కేఎస్ శ్రీనివాసరాజు, పోల భాస్కర్, ధర్మకర్తల మందడి సభ్యులు జిఎస్ఎస్ శివాజి , బొండా ఉమామహేశ్వరరావు, రాయపాటి సాంబశివరావు పొట్లూరి రమేష్, సండ్ర వెంకటవీరయ్య, రుద్రరాజు పద్మరాజు, మేడా రామకృష్ణారెడ్డి, డొక్కా జగన్నాథం, స్వప్న, బీకే పార్థసారధి, దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సింగ్, కమిషనర్ వైవీ అనురాధ, ప్రత్యేక ఆహ్వానితులురాఘవేంద్రరావు, అశోక్‌రెడ్డి, ఎన్ శ్రీకృష్ణ పాల్గొన్నారు.

## త్వరలో 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

**శాసనమండలి విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్**



**రాజధాని వార్తలు, సచివాలయం :** త్వరలో 20 వేల ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు శాసనమండలి విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. త్వరలో మరో 10 లక్షల మందికి నిరుద్యోగ భృతి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నిరుద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎన్జీవోలు, ఆర్.టి.సి ఉద్యోగులకు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చామన్నారు. హోంగార్డులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పలు విభాగాల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలకు జీతాలు పెంచామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి రంగాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దేశవిదేశాలకు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ కంపెనీల ద్వారా ఎందరికో ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. మరిన్ని ఐటీ కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం అని, అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. రక్షణ రంగాన్ని ప్రైవేటు పరం చేసిన ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమన్నారు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో రూ.45 వేల కోట్ల కుంభకోణం చోటుచేసుకుందన్నారు. త్వరలో మరెన్నో కుంభకోణాలు వెలుగులోకి రానున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడి ప్రభుత్వం ఇప్పటి వరకూ 20 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించిందన్నారు. ఉపాధి కల్పనలో చంద్రబాబునాయుడు ప్రభుత్వంతో నరేంద్రమోడీ ప్రభుత్వానికి పోలికే లేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు రావాలంటే సీఎం చంద్రబాబునాయుడు మరోసారి గెలిపించాల్సిన అవసరం ప్రజలకుందన్నారు. బాబు వస్తేన జాబు వస్తుందన్న నినాదాన్ని చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిజం చేసిందన్నారు.

## 7న దేశవ్యాప్తంగా రోడ్డుట్రాన్స్‌పోర్టు సమ్మె

**విజయవంతం చేయాలని వక్తల పిలుపు**

**రాజధాని వార్తలు, అమరావతి :** కుంద్ర ప్రభుత్వం నూతన రోడ్డు రవాణా సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రదాన కార్యదర్శి రావులపల్లి రవీంద్రనాద్ డిమాండ్ చేశారు. విజయవాడలోని దాసరి నాగభూషణరావు భవన్‌లో ఏపీ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక జేఏసీ సమావేశం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫేడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రవీంధ్రనాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెంచుతున్న డీజిల్,పెట్రోల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. అయిల్ ధరలపై వేసిన వ్యాట్ సర్వీస్ పన్నులను వెంటనే రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా డీజిల్,పెట్రోల్ ధరలు ఒకేవిధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అయిల్ కంపెనీలకు రోజువారి ధరలు పెంచుకునే అనుమతులను, ఎఫ్‌సీడీఎల్ చలానా, జరిమానాలు పెంచుతూ విడుదల చేసిన 894 గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు)రాష్ట్ర ఉపాధ్యక్షులు ముజఫన్ అహ్మద్ మాట్లాడుతూ ఆటో మోటారు కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐతో కూడిన సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలనీ, భారీగా పెంచిన థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియంను 50శాతానికి తగ్గించాలని కోరారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకుల విశ్వనాథ రవి మాట్లాడుతూ ఆరష్టంలోని అన్ని జిల్లాల్లోనూ రోడ్డు హద్రతా కమిటీల్లో ఆటో, మోటారు కార్మిక సంఘాల అసోసియేషన్ అధ్యక్ష,ప్రతినిధులకు భాగస్వామ్యం కల్పించాలని, అన్నిజిల్లాల్లో డ్రైవింగ్ స్కూళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఆటో మోటారు వాహనాలపై రవాణాశాఖ, పోలీస్ అధికారులు ఎడతెరిపి లేకుండా పెకుండా పెడుతున్న అక్రమ కేసులు అధిక జరిమానాలను వెంకనే అపాలని, విమానాలు, సముద్ర బోట్లకు డీజిల్ అయిల్‌పై ఇస్తున్న రాయితీలను ఆటోలకు,లారీలకు కల్పించి రవాణా రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎఐటియుసి) వర్కింగ్ ప్రెసిండెంట్ పి. ప్రభాకర్,ఐఎఫ్‌టీయూ నాయకులు ఎల్.వి. కుటుంబరావు పాల్గొన్నారు.

# వందకు వెయ్యి కష్టాలు

- మళ్లీ ఏటీఎం యంత్రాల్ని సవరించాల్సిందే..
- భారం వంద కోట్లు పైనే
- లబోదిబోమంటున్న ఏటీఎం నిర్వాహకులు
- మళ్లీ నగదు కష్టాలు




**బిజినెస్ డెస్క్:** కరెన్సీ నోట్ల రూపంలో మోడీ సర్కారు చేస్తున్న ప్రయోగాల కారణంగా దేశ ప్రజలకు మళ్లీ నగదు కష్టాలు వచ్చే అవకా శాలు కనిపిస్తున్నాయి. నోట్ల రద్దు నేపథ్యాన్ని ఆసరగా చేసుకొని వ్యవస్థలోకి మొదలైన కొత్త కరెన్సీ కాగితాలరాక కొనసాగుతూ వస్తోంది. రూ.200 నోటు నుంచి మొదలైన కొత్త కరెన్సీ కాగితాల తయారీ ఆ తరువాత రూ.500, రూ.50, రూ.10, రూ.200 నోట్లకువిస్తరించింది. తాజాగా సర్కారు కొత్త రూ.100 కరెన్సీనోట్లను కూడా మార్కెట్లోకి తీసుకురానున్నట్టుగా ప్రకటించింది. దీనికి సంబం ధించిన ముద్రణ కూడా ఇప్పటికే ప్రారంభమైందని కూడా భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) కూడా ధ్రువీకరించింది. ఇయితే ఇక్కడే అసలు సమస్య మొదలు కానుంది. ఇప్పటి వరకు సర్కారు కొత్తగా చెలామణిలోకి తెచ్చిన రూ.2000, రూ.500,రూ.50, రూ.10 నోట్లు వ్యవస్థలోని నగదు లావాదేవీల్లో ఎక్కువగా ప్రాధాన్యత లేనివి. అయితే ఈ సారి సర్కారు వ్యవస్థలో ఎక్కువగా చెలామణిలో ఉండే వంద నోట్లతో ప్రయోగానిక దిగింది. వీటిని సర్కారు దశల వారీగా వ్యవస్థలోకి తేనుండడంతో మళ్లీ నగదు కష్టాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**2,40,000 ఏటీఎంలను సవరించాలి..**

సర్కారు కొత్తగా వ్యవస్థలోకి అందుబాటులోకి తేనున్న వంద నోట్ల కారణంగా ఏటీఎం నిర్వహణ సంస్థలపై దాదాపు రూ.100 కోట్ల వరకు అదనపు వ్యయం పడనుంది. ప్రస్తుతం చెలామణిలో ఉన్న వంద రూపాయల నోటు 157 మి.మీ/ 73 మి.మీ సైజులో ఉంది.. ఇప్పుడు సర్కారు కొత్తగా అందుబాటులోకి తెనున్న వంద రూపాయల నోటు 142 మి.మీ/66 మి.మీ. సైజులో ఉండనున్నట్టుగా ఆర్‌బీఐ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొత్త నోట్లకు అనుగుణంగా ఏటీఎంల నిర్వహణ సంస్థలు ఏటీఎం యంత్రాలలోని నోట్లను ఉంచే క్యాట్రిడ్జ్‌లలో సవర ణలు చేయాల్సి ఉంటుంది. ఇలా దేశ వ్యాప్తంగా దాదాపు 2,40,000 ఏటీఎం యంత్రాలలో క్యాట్రిడ్జ్‌లను మార్చేందుకు గాను ఆయా సంస్థలకు దాదాపు రూ. 100 కోట్ల వరకు ఖర్చు కానుంది. దీనికి తోడు కనీసం ఏడాది కాలం పట్టే అవకాశం ఉందని ఆయాసంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. గత ఏడాది సర్కారు చెలామణిలోకి తెచ్చిన రూ.200 నోటుకు అనుగుణంగా ఏటీఎం యంత్రాల క్యాట్రిడ్జ్‌లలో మార్పులు చేయడమే ఆయా సంస్థలు ఇప్పుడిప్పుడు పూర్తిచేస్తున్నాయి.. ఈ లోపే సర్కారు కొత్తగా రూ.100 నోట్లును చెలామణిలోకి తేవడం పట్ల ఏటీఎం సంస్థ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాయి. సమాజంలో రూ.100 నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉంటుందని.. ఈ నేపథ్యంలో ఏటీఎం నుంచి వంద నోట్ల ట్రేలను సవరించేందుకు ఎక్కువ సమయం పట్టన్నుందున ఈ లోపు వ్యవస్థలో చిల్లర కష్టాలు మొదలయ్యే అవకాశం లేకపోలేదని ఆయా సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. ఆర్‌బీఐ కొత్త వంద నోట్లను ఎంత మొత్తంలో విడు దల చేయనుంది.. పాత నోట్లను ఎప్పటికల్లా వ్యవస్థ నుంచి పుర్తిగా ఉపసంహా రించనుందన్న అంశాలపై ఒక స్పష్టమైన ప్రణాళిక, స్పష్టత లేకుంటే కొత్త వంద నోట్లతో ప్రజలకు సరికొత్త కష్టాలు తప్పకపోవచ్చని వారు చెబుతున్నారు.

# బిజినెస్ బాబాలు

**భోగాలాసనకు దూరంగా ప్రజా క్షేమంకోసం కృషి చేస్తూ వారిలో మంచితనం, సద్భావన, సమష్టి జీవన విధానాన్ని పెంచే వారే..యోగులు..బాబాలు.. సద్గురువులు పరిస్థితులు మారిపోయాయి. ప్రస్తుతం కాషాయాంబర దారులంతా ఆత్యాధ్మికత, ప్రాచీన సంప్రదాయాల పేరిట జనాన్ని మాయలో ముంచుతున్నారు. మన రుషులు, దేశవాళీ వైద్యం, సాధన యోగాలపై ప్రజలకున్న ఆసక్తిని, గౌరవాభిమానాలను వారు క్యాష్ చేసుకుంటున్నారు. ఆ కోవలోకి వచ్చేవారే సద్గురు జగ్గీవాసుదేవ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీశ్రీశ్రీరవిశంకర్, యోగా గురు బాబారామ్‌దేవ్..**

## రామకృష్ణయాదవ్





ముందుగా పతంజలి ఉత్పత్తుల బాబారామ్ దేవ్ గురించి తెలుసుకుందాం.. కాంగ్రెస్ హయాంలో అనేక రాష్ట్రాల్లో చట్టాలను అతిక్రమించి వందలాది ఎకరాలు పొందారని అభియోగాలున్నాయి. జమిందారీ రద్దు, భూ సంస్కరణల చట్టాలతో 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై 81 భూకబ్జా కేసులు, తక్కువ స్టాంపు డ్యూటీలు తీసుకున్నారని 52 కేసులు నమోదు చేసింది. దీంతో రాష్ట్రానికి రూ.10 కోట్లు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం గగ్గోలు పెట్టింది.

పతంజలి ట్రస్టు పేరుతో బినాబీ లావాదేవీలను నడుపుతోందని, వీటిలో యజమానులు ఎవరో తెలపడంలేదని అప్పటి ముఖ్యమంత్రి విజయ్ బహుగుణ తేల్చిచెప్పగా, హరిద్వార్‌లోని ఇరేట్ గ్రామస్తులు మా పంటపొలాలను లాక్కున్నాడని ఆందోళన నిర్వహించారు. ముస్తాఫాబాద్‌లో సరైన పత్రాలు లేకుండా 84.86 ఎకరాలు కొనుగోలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అక్కడే పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్ పేరుతో ప్రభుత్వ సంస్థల అనుమతి లేకుండా భూములు కాజేశారు. పతంజలి 444 ఉత్పత్తుల్లో 45 రకాల కాస్మెటిక్స్, 30 రకాల ఆహార ఉత్పత్తులు ఉన్నాయి.


| | |
|---|---|
| పూర్తిపేరు | : రామకృష్ణయాదవ్ |
| మతం | : హిందూ |
| సంస్థాపితం | : పతంజలి (దేశ విదేశాల్లో పేరు గడించిన యోగా గురు) |
| జాతీయత | : భారతీయుడు |
| పుట్టిన తేది | : 1965 డిసెంబరు 25 |
| గౌరవ పురస్కారం | : కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ గౌరవ డాక్టరేటు (భువనేశ్వర్) |
| సంపద | : 16 వేల కోట్లు |

పతంజలి నూడిల్స్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టేముందు మల్టీ నేషనల్ కంపెనీ నెస్లేను తీవ్రంగా దెబ్బకొట్టింది. 2 నిముషాల్లో ఉడికే ఈ నూడిల్స్‌లో విషపదార్థం ఆర్సెనిక్ ఉందన్నారు. ప్రపంచంలోనే ఆహార, పానీయాల పెద్దకంపెనీ నెస్లే మనదేశంలో 30 ఏళ్లుగా వ్యాపారలావాదేవీలు జరుపుతోంది. 2014 వరకు 4 లక్షల టన్నుల నూడిల్స్‌ను భారతదేశ వినియోగ దారులు ఉపయోగించారు. నెస్లేపై ఆరోపణలు వెల్లువెత్తగానే 50 బిలియన్ డాలర్ల నూడిల్స్‌ను భారత దేశం నుంచి ఆ కంపెనీ వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది.

ఆయన రాజకీయ వ్యాఖ్యలు కూడా దూమారం లేపాయి. రాహుల్ తరచుగా దళితుల ఇళ్లల్లోకి వెల్లి హనీమూన్, పిక్నిక్‌లు జరుపుకుంటారని అన్నారు. దీంతో దళిత సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడంతో ఆయన బహిరంగ క్షమాపణ చెప్పారు. రాహుల్ దళిత యువతిని పెళ్లి చేసుకుంటే అదృష్టం కలసి వచ్చి ప్రధాని అవుతారని కూడా ఎద్దేవా చేశాడు. ఈ విషయంలో ఎస్సీ,ఎస్టీచట్టాలతో ఆయనపై కేసు నమోదు చేయాలని వామపక్షపార్టీలు ఆందోళన నిర్వహించాయి. ఏకత్వం కోసం యోగా అనే రామ్‌దేవ్‌బాబా రామజన్మభూమి విషయంలో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. ఆచార్య బాలకృష్ణతో కలసి సాగిస్తున్న పతంజలి రాష్ట్రంలో రూ. 1000 కోట్ల పెట్టుబడులు పెడుతుందని రాష్ట్రప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. విజయనగరంలో ఔషధ మొక్కలను, నెల్లూరులో కాటిల్ బ్రీడింగ్ కేంద్రాన్ని, ఆయుర్వేద రీసెర్చ్ సెంటర్‌ను తిరుపతిలో నెలకొల్పుతామంటున్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక అమాంతం పెరిగిన పతంజలి లాభాలు 2017లో 5 వేల కోట్ల టర్నోవర్‌తో జరిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు 172 ఎకరాలను కేటాయించింది. అనేక నగరాల్లో విలాస వంతమైన భవనాలతోపాటు అనేక లగ్జరీ కార్లు ఉన్నాయి. ఆయన సంపద రూ. 16 వేల కోట్లు.

## సద్గురు జగ్గీవాసు దేవ్







1999 జూన్ 24న జగ్గీవాసుదేవ్ యోగిగా మారారు. ఈషా ఫౌండేషన్ తరపున తమిళనాడులోని కోయంబత్తూరుకు 30 కిమీ దూరంలోని పశ్చిమ కనుమల్లోని వెలియన్‌గిరి కొండల్లో యోగాలయాన్ని ఆయన నిర్మించి దానిలో 112 అడుగుల ధ్యానలింగాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని డిజైన్‌కు రెండేళ్లు పట్టగా, నిర్మించడానికి 8 నెలలు పట్టింది. గతేడాది ఆంధ్రప్రదేశ్ మంత్రులకు ఇన్నర్ ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం, ప్రభుత్వం ఆయన కోసం 400 ఎకరాలను కేటాయించడం వివాదానికి దారితీసింది. ధ్యానలింగాన్ని గిరిజనులకు చెందిన అటవీభూముల్లో నిర్మించేరనేది కఠిన నిజం. బాధితుల్లో ఒకరైన ముత్తమ్మ ఆమె పిల్లలు వారికి చెందిన ఆశ్రమంలోనే పనిచేస్తూ ఉంటారు. ఇది తమదని ఇందులో తమ ఇళ్లు ఉండేవని ఎంతచెప్పినా వినేవారు ఎవరూ లేరని వాపోతారామే. ఐద్యా ఆధ్వర్యంలో కోయంబత్తూరులో దీనిపై నిరసన దీక్ష కూడా చేశారు. అయితే ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ధ్యానలింగ నిర్మాణాలతో 200 మంది గిరిజనులు నిరాశ్రయులయ్యారు.

| | |
|---|---|
| పూర్తి పేరు | : జగదీశ్ వాసుదేవ్ |
| మతం | : హిందూ |
| సంస్థాపితం | : ఈషా ఫౌండేషన్ |
| జాతీయత | : భారతీయుడు |
| భార్య | : విజయకుమారి |
| కూతురు | : రాధే |
| పుట్టిన తేది | : 1957 సెప్టెంబరు 3 |
| జన్మస్థలం | : మైసూర్ |
| గౌరవ పురస్కారాలు | : పద్మ విభూషణ్, ఇందిరా గాంధీ పర్యావరణ పురస్కారం |
| సంపద | : వెయ్యికోట్లు |

మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డి. హరిపరాంథమన్ ఈ ఆశ్రమ ప్రారంభోత్సవానికి రాకూడదంటూ ప్రధాని మోడీకి లేఖ రాస్తూ , ఆ ప్రాంత గిరిజనులకు న్యాయం చేకూర్చాలని ఆయన బహిరంగ లేఖ రాసినప్పటికీ ఆయన దాన్ని ఖాతరు చేయకుండా హాజరవడం ప్రజలకు ఆగ్రహం కలిగించింది. తమిళనాడు ప్రభుత్వం కూడా దాన్ని అక్రమ నిర్మాణంగానే తెలియచెప్పింది. అయినా ఇంతవరకు ఏ చర్యలూ తీసుకోలేదు. హైకోర్టులో మూడు రిట్ పిటిషన్లు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నయ్యార నది కూడా కాలుష్యానికి గురవుతోంది. విగ్రహ ప్రతిష్టాపనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోలేదు.

వ్యక్తిగత వివరాల్లోకి వస్తే ఆయన భార్య విజయకుమారిని ఆయన హత్యచేశాడని ఆయన మామగారే కేసు నమోదుచేశారు. భారతి అనే మహిళతో అక్రమ సంబంధం నెరపుతూ ఆమెను చంపి బెంగళూరు నుంచి తాము రాకుండానే దహన సంస్కారాలు నిర్వహించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఆమె మహాసమాధి పొందిందని జగ్గీ చెబుతుంటారు. వాస్తవానికి మహాసమాధి పొందిన వారిని సమాధి చేయాల్సి ఉండగా అందుకు వ్యతిరేకంగా ఆయన చితికి నిప్పంటించారు. కూతురు రాధే భరత నాట్య కళాకారిణి, ఆమెకు సంగీతకారుడితో పెళ్లి నిర్వహించాడు. ఆశ్రమంలో వీరంతా భోగాలు అనుభవిస్తుంటారు. ఒకచోటినుంచి మరో చోటికి వెళటానికి కూడా వారు కుషన్‌లతో నిండిన పల్లకీల్లో వెళుతుంటారు. కర్మఫలం అనుభవించాలంటూ ఆయన భక్తులతో పల్లకీలు మోపిస్తూ నియంతృత్వాన్ని అమలు చేస్తున్నారు.

గవర్నర్లు, ప్రధాని, అనేకమంది కాషాయాంబరదారులతో సన్నిహిత సంబంధాలు నెరపుతున్న ఆయన అక్రమాలు,అన్యాయాలకు పాల్పడినా చట్టాలు ఏమీ చేయలేకపోతున్నాయి. విలాసవంత జీవితంతోపాటు అనేక లగ్జరీ కార్లు ఉన్న ఆయనకు మోటార్‌బైక్‌లంటే మహామోజు.. వర్షంలో ఆయన చేసే మోటారు బైక్ విన్యాసాలు అన్నీఇన్నీ కావు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్





గొడవలు, కొట్లాటలు, హింస లేని సమాజం కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పాటు చేశానని చెప్పుకునే రవిశంకర్ దేశ విదేశాల్లో అనేక మందిని ఆకర్షించారు. కులమతాలకు అతీతంగా శాంతియుత సమాజాన్నిఏర్పాటు చేయడమే లక్ష్యంగా చెప్పుకుంటారు. ఇరాక్, ఐవరీ కోస్టు,కాశ్మీర్, బీహార్‌ల్లో విపక్షాల మధ్య చర్చలు జరపడానికి ఆయనను ఆహ్వానించాయి. 500 ఏళ్ల కృష్ణదేవరాయ పట్టాభిషేకం కమిటీకి ఆయనను చైర్మన్‌గా. అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డుకు సభ్యుడిగా కూడా ఆయన సేవలు అందచేస్తున్నారు. బాబ్రీ మసీదు– రామజన్మభూమి వివాదాన్ని మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకోమని సుప్రీంకోర్టు కోరడంతో ఆయన ముస్లిం సంఘాలతో మధ్యవర్తిత్వం నడుపుతున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ప్రపంచానికి ఆయనలోని మరో కోణం కనిపించింది. ఆయన వ్యాఖ్యలపై హైదరాబాద్‌కు దర్సంగ్ జిహాద్ ఓ సహదత్ (డీజేఎస్) కు చెందిన సల్లావుద్దీన్ అఫాన్ ముస్లిం మనోభావాలను ఉద్దేశ్యపూర్వకంగా దెబ్బతీశారంటూ మొఘల్‌పురా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదే వ్యాఖ్యలతో సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు అయ్యింది. అయోధ్య రామమందిర నిర్మాణానికి కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే భారత్ సిరియాగా మారిపోతుందని ఇక్కడ రక్తపాతం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. దీనిపై అన్ని సంఘాలు నిరసన వ్యక్తం చేయడంతో అది ఉదాహరణగా మాత్రమే చెప్పానని, సిరియాలాంటి పరిస్థితులు మనదేశంలో ఎప్పటికీ ఉద్భవించబోవని, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ దేశాల్లో కూడా పనిచేస్తుందని మీడియాకు వివరణ ఇచ్చుకున్నారు. అయేధ్య కేసులో 500 మంది మధ్యవర్తులను అయోధ్య, బెంగళూరు, లక్నో, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నైల్లో కలుసుకున్నానని ముస్లిం సంఘాల సహకారం మరిచిపోలేనిదని ఆయన చెప్పుకొచ్చారు.

| | |
|---|---|
| పూర్తిపేరు | : రవిశంకర్ |
| మతం | : హిందూ |
| సంస్థాపితం | : ఆర్ట్ ఆఫ్ లివింగ్, (మానవ విలువల కోసం నడుపుతున్న అంతర్జాతీయ సంస్థ) వరల్డ్ ఫోరం ఫర్ ఎథిక్స్ ఇన్ బిజినెస్ |
| జాతీయత | : భారతీయుడు |
| పుట్టిన తేది | : 1956 మే 13 |
| జన్మస్థలం | : పాపనాశం , తమిళనాడు |
| గురువు | : మహర్షి మహేష్ యోగి |
| గౌరవ పురస్కారాలు | పద్మ విభూషణ్, ఇందిరా గాంధీ పర్యావరణ పురస్కారం |
| సంపద | : రూ. 16 వేల కోట్లు |

ప్రభుత్వ పాఠశాలలు నక్సలిజానికి బీజం వేస్తున్నాయని, అందువల్ల వాటిని ప్రైవేటీకరణ జరపాలని రాజస్థాన్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మూడురోజుల ప్రపంచ సాంస్కృతిక వేడుకల కోసం యమునా నదిని వరదలు నుంచి రక్షించే పీఠభూమలను ధ్వంసం చేశారని ఎన్‌జీటీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించింది.

## ఒకే ఒక్కడు





బ్రిటీషువారి కాలంలోనే హృదయవిదారకమైన సతి (భర్తతోపాటు చితిమంటల్లో మరణించడం)ని సంఘసంస్కర్త రాజారామ్మోహన్‌రాయ్ ఆధ్వర్యంలో నిషేధించగా, 1987లో రాజస్థాన్‌లోని సికార్ జిల్లా డియోరాలో జరిగిన రూప్‌కన్వర్ సతిపై నిరసన ఉద్యమాన్ని నడిపిన సామాజిక వేత్త స్వామి అగ్నివేశ్. అగ్నివేష్ ఆర్యసమాజ పండితుడి, సామాజికవేత్త, గిరిజనులు, దళితుల అభ్యున్నతి కోసం , మద్య నిషేధం, వెట్టిచాకిరి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనం కోసం ఆయన అహరహం కృషిచేస్తున్నారు. ఆయనపై మూకదాడులు జరపడం అమానుషం. స్వామి అగ్నివేష్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉద్యమకారుడు. 1979లో హర్యానాలో దేవీలాల్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వంలో సుష్మాస్వరాజ్, ఆయన మంత్రులుగా పనిచేశారు. ఆపై ఆయన రాజకీయాల నుంచి తప్పుకొని సామాజిక సమస్యలపై ఉద్యమించిన అసలు సిసలు హిందువు. వెట్టి కార్మికుల కోసం బంధువా విముక్తి సంస్థ స్థాపించి పోరాటాలు సలిపారు. ఈనెల 17న జార్ఖండ్‌లో పర్యటిస్తుండగా బీజేపీకి చెందిన హిందూత్వ గ్రూపులు రాముడు పేరుకు అప్రదిష్ట తెచ్చారన్న ఆరోపణలతో 79 ఏళ్ల వయస్సులో సమాజం కోసం కృషి చేస్తున్న వృద్ధుడిపై దాడి జరిపి తీవ్రంగా కొట్టడం మానవత్వానికే మచ్చ. ఆయన కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జార్ఖండ్‌లోని పాకూర్ జిల్లా యంత్రాగానికి అందించినా ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టలేదు. దేశంలోని దళితులు, గిరిజనలు కోసం ఆయన కార్యక్రమం ప్రారంభించగా 25 వేల మంది వస్తారనుకుంటే మరో లక్షమంది అధికంగా వచ్చారు. అయినా ప్రభుత్వం ఏమాత్రం భద్రతా ఏర్పాట్లు చేయలేదు. ఆయన బస చేసిన హోటల్ నుంచి బయటకు రాగానే ఆయనపై అల్లరి మూకలు దాడి చేసి బట్టలు చింపి, గాయాలు చేశారు. ఈ ఘటనలో అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేశారు. ఈ ఘటనకు ముందు జార్ఖండ్‌లో ఉపాధిహామీ పథకంలో ఆదివాసీలకు కనీస వేతనం ఇవ్వడం లేదని చట్ట ప్రకారం ఏడాదికి 100 రోజులు పనిదినాలు కాకుండా కేవలం 42 రోజులే ఉపాధి కల్పిస్తున్నారని ఆరోపించడమే ఆయన చేసిన నేరం. 2011లో అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే చేసిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. అయితే దానిలోని కొందరు సభ్యులు ఆయనను కుట్రలతో వేధింపులకు గురిచేయడంతో ఆయన ఆ బృందం నుంచి నిష్క్రమించారు. హిందువేతరులకు కూడా పూరీలోని జగన్నాథ స్వామి దర్శనం కల్పించాలన్న విజ్ఞాపనతో ఆయన పూజారుల ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది. దాంతో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో భౌగోళికంగా గుహలో ఏర్పడే మంచు (లింగాన్ని)ను చూడటానికి ఇంతమంది వెళుతూ ప్రకృతి ప్రకోపానికి ఎందుకు బలి అవుతున్నారని వాపోయినందుకు, హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆయనను సుప్రీంకోర్టు స్వామి అగ్నివేశ్‌ను మందలించింది.



| | |
|---|---|
| మతం | : హిందూ, సామాజికవేత్త |
| స్థాపితం | : బంధువా ముక్తి మోర్చా |
| జాతీయత | : భారతీయుడు |
| పుట్టిన తేది | : 1965 డిసెంబరు 25 |
| జన్మస్థలం | : శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ |
| గౌరవ పురస్కారాలు | : రాజీవ్ గాంధీ నేషనల్ సద్భావనా అవార్డు (నోబుల్ బహుమతి తర్వాత) |

# నేడు మెగా హెల్త్ క్యాంప్



**రాజధాని వార్తలు, విజయవాడ :** నగరంలో ప్రప్రథమంగా హోటల్ సదరన్ గ్రాండ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు హోటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ పి వి కె రాజేష్ తెలిపారు. ప్రముఖ హాస్పటల్స్ కు చెందిన వైద్యులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు హోటల్ సదరన్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉచిత వైద్య శిబిరంకు సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. హెచ్ సి జి క్యాన్సర్ హాస్పటల్, గణేష్ గ్యాస్ట్రో, కిషోర్ డెంటల్ హాస్పటల్,శంకర నేత్ర చికిస్తాలయా హాస్పటల్ తో పాటు పలు హాస్పటల్స్ కు చెందిన వైద్యులు శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని ఆయన వివరించారు. హోటల్ రంగంలో మొదటి సారిగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదరన్ ట్రావెల్స్ అండ్ హోటల్స్ అధినేత ఆలపాటి వెంకటేశ్వరరావు ఇచ్చిన పిలుపులో భాగంగా తమ హోటల్లో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో పాల్గొన్నవారికి వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు,అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేస్తామని చెప్పారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లక్కీ కూపన్ హెల్త్ కార్డ్ వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుతెలియజేసారు. ఈ సమావేశంలో డాక్టర్ గణేష్, డాక్టర్ కిషోర్, లక్కీకూపన్స్ హెల్త్ కార్డ్ ప్రతినిధి పగడాల శ్వేత,శంకర నేత్ర చికిస్తాలయా ప్రతినిధి కోటిరత్నం,హెచ్ సి జి రీజనల్ హెడ్ సెంథిల్,పంటల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో మార్పు

**విఐటీ ఎపి యూనివర్సిటీ ప్రథమ సంవత్సర విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో విఐటీ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్**

**రాజధాని వార్తలు, అమరావతి:** జీవితంలో కష్టపడటం మరియు నిజాయితీగా ఉండటం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విఐటీ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ చెప్పారు. ప్రతిష్టాత్మకమైన అమెరికన్ విశ్వవిద్యాలయం మిచిగన్ డియర్ బోర్న్ తో కలిసి విఐటీ ఎపి ప్రారంబించిన బాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు మరియు వివిధ ఇంజనీరింగ్ కోర్సుల మొదటి సంవత్సరం తరగతులు ఈ రోజు ప్రారంభం అయ్యాయి, ఈ సందర్భంగా మాట్లాడిన విఐటీ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ డియర్ బోర్న్ యూనివర్సిటీలో ఒప్పందంలో భాగంగా విద్యార్థులు అమెరికాలో కూడా ఈ కోర్సు చదువుకునే అవకాశం ఉందని రెండు సంవత్సరాలు ఇక్కడ ఒక సంవత్సరం అమెరికాలో చదువుకోవచ్చని దీని కోసం ప్రత్యేకంగా స్కాలర్ షిప్ సదుపాయం కూడా ఉందని తెలిపారు,ఐఐఎం అహ్మదాబాద్ డైరెక్టర్ ,ఫ్లేమ్ యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పని చేసిన డాక్టర్ ఇందిరా జే పరీఖ్ ని విఐటీ–ఎపి బిజినెస్ స్కూల్ అడ్వైజర్ గా లిబరల్ ఆర్ట్స్ లో ఇందిరా పరేఖ్ కి ఉన్న అనుభవం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని విఐటీ ఎపి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాధన్ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కి డిమాండ్ బాగా ఉందని విఐటీ ఎపి బిజినెస్ స్కూల్ ద్వారా విద్యార్థుల ఎదుగుదలకు మంచి పునాది పడుతుందన్న నమ్మకం తనకు ఉందని డాక్టర్ ఇందిరా జే పరీఖ్ అన్నారు,బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా విఐటీ–ఎపి యూనివర్సిటీ నిలుస్తుందని ,28 రాష్ట్రాల నుంచి పలు దేశాలు నుండి విద్యార్థులు మరియు పదిహేను రాష్ట్రాల నుండి ,విదేశి అధ్యాపకులు ఇక్కడ విద్య ని బోధిస్తున్నట్లు విఐటీ–ఎపి యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంధ్యా పెంటారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విఐటీ–ఎపి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ శుభకర్, విఐటీ ఎపి బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ ఎస్.జయవేలు మరియు విఐటీ–ఎపి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్వీ శివకుమార్ పాల్గొన్నారు.




బీటెక్, బీబీఏ విద్యార్థులనుద్దేసించి మాట్లాడుతున్న విఐటీ ఎపి యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాధన్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com